# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 244 పేజీలు - 6 శుక్రవారం 26 జూలై 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.







# 'బట్టి' పద్దు @ రూ.2,91,159 కోట్లు

- రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు, మూలధన వ్యయం రూ.33, 487 కోట్లు, ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులకు ప్రతిపాదన
- హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేసి తీరుతాం
- రైతులకు రుణమాఫీ చేస్తామన్నాం, చేసి చూపించాం
- రూ.2లక్షల వరకు రుణం ఉన్న రైతులకూ త్వరలోనే మాఫీ
- అదే క్రమంలో త్వరలో రైతు భరోసా కింద రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తాం
- జాబ్ క్యాలెండర్ విడుదలకు రంగం సిద్ధం చేస్తున్నాం
- మహిళల కోసం మరో కొత్త పథకం ప్రవేశ పెడుతున్నాం
- బడ్జెట్ ప్రసంగంలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క వరాల జల్లు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను డిప్యూ టీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రూ.2,91,159 కోట్లతో పూర్తిస్థాయి బడ్జెట్‌గా ప్రవేశపెట్టా రు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు కాగా మూ లధన వ్యయం రూ.33,487 కోట్లు గా ప్రతిపాదించారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకో వాలని ప్రతిపాదించారు. సంక్షేమం, అభివృద్ధికి భారీగా నిధులు కేటా యించారు . ఈ క్రమంలో భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికి అభివృద్ధిని ఆపలేద న్నారు. డిసెంబర్ నుంచి పథకాల కోసం రూ.34,579 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లిస్తున్నా మని పేర్కొన్నారు. గతంలో పేపర్ లీకులు, నిరుద్యోగులకు ఉద్యో గాలు రాని పరిస్థితి ఏర్పడిందని అం టూ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటికే 31,768 ఉద్యోగ నియామక పత్రాలు అందించామని చెప్పారు.త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు, ఆరో గ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం' అని డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క పేర్కొన్నారు. ఇక రుణ మాఫీపై తప్పుడు ప్రచారం చేస్తు న్నారని విపక్షాలపై భట్టి మండిప డ్డారు. రుణమాఫీకి రూ.31వేల కోట్లు సమీకరిస్తున్నామని, త్వరలో పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చాము, కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని అంటూ ఇప్పటికే లక్ష వరకు రుణం ఉన్న 11.34 లక్షల రైతులకు రుణమాఫీ చేశామని ప్రకటించారు. రూ.2లక్షల వరకు రుణం ఉన్న రైతులకు త్వర లో రుణమాఫీ అవుతుందన్నారు.రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలన్నది తమ సంకల్పమన్నారు. త్వరలో భూమి లేని రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు అందిస్తామన్నారు.రైతులు పండించే వరి సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తామని, ప్రధాని ఫసల్ బీమా యోజనలో చేరబోతు న్నామ ని మొత్తం వ్యవసాయ రంగానికి రూ.72,659 కోట్లు ఖర్చు చేస్తున్నా మని చెప్పారు. ఇక ప్రజా వాణి సక్రమ నిర్వహణకు ఒక ప్రత్యే క ఐఏఎస్ అధికారిని కూడా నియ మించామని తెలిపారు.గాంధీ, ఇందిరమ్మ, రాజీవ్ ల ఆశయస్ఫూర్తితో గ్రామీణ స్వరాజ్యానికి కృషి చేస్తామన్నారు. 'మిషన్ భగీరథ'లో జరిగిన అవకతవకల వల్ల ఇప్పటికీ చాలా గ్రామాల్లో తాగునీటి వసతి లేదన్నారు ఉప ముఖ్యమంత్రి. తాగునీటి ఎద్దడిని సమర్థవంతంగా పరిష్కరించామని పేర్కొన్నారు. బాలబాలికలకు పౌష్టికాహారాన్ని అందించటంతో పాటు, విద్యను కూడా అందించాలనే సంకల్పంతో అంగన్ వాడీ కేంద్రాలను ప్రీ స్కూల్స్ గా మార్చాలని నిర్ణయించామని చెప్పారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేశామని, పాఠశాలల నిర్వహణను అప్పగిస్తామని చెప్పారు.

### ధరణికి మరమ్మతులు

గత ప్రభుత్వం కుట్రపూరితంగా 'ధరణి'ని చేసిందని విమర్శించారు. లోపభూయిష్టమైన ధరణి వల్ల చాలా మందికి రైతుబంధు, రైతు బీమాలను కూడా చాలా మంది రైతులు అందుకోలేకపోయారన్నా రు. ధరణి పోర్టల్ వల్ల వచ్చే సమ స్యల పరిష్కారానికి ఒక కమి టీని వేసామన్నారు. కమిటీ అధ్యయనం పూర్తయ్యాక సరైన నిర్ణయం తీసు కుంటామని చెప్పారు.

### నకిలీ విత్తనాలను అరికడతాం

ఇక వ్యవసాయానికి తీరని నష్టం కలిగిస్తున్న నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఎప్పటికప్పుడు విత్తనాల షాపుల్లో తనిఖీ లు చేస్తున్నామన్నారు. అలా గే అక్రమాలు జరిపే వారి పై పీడీ యాక్ట్ ను కూడా ప్రయోగిస్తున్నా మన్నారు.

### ఉచితంతో రూ.2,351 కోట్లు ఆదా

ఇక మహాలక్ష్మీ ఉచిత పథ కంపై మాట్లాడుతూ 68. 60 కోట్ల ప్రయాణాలను తెలంగాణ మహి ళలు ఉప యోగించుకున్నారు. దీని ద్వారా తెలంగాణ మహి ళలకు రూ.2,351 కోట్లు ఆదా అయ్యింద న్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల తెలంగాణ ఆర్టీసీకి ఎంతో మేలు జరుగుతున్నదని భట్టి చెప్పారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 'మహాలక్ష్మీ' పథకంకింద ఫ్రీ బస్సు జర్నీస్కీమ్ ఇంప్లిమె ంట్ చేసి కొనసాగిస్తున్న విషయం తెలిసిందే అన్నారు.

### మహిళల కోసం మరో సరికొత్త పథకం

మహిళలకు మరో పథకాన్ని ప్రభు త్వం ప్రవేశపెడు తున్నట్లు ప్రకటిం చారు భట్టి. 63లక్షల మంది మహి ళలను విజయవంతమైన వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్ద డంలో భాగంగా 'ఇందిరా మహిళా శక్తి పథకం' రూపకల్పన చేసినట్లు చెప్పారు. స్త్రీ నిధి ఏర్పాటు, బ్యాం కులతో అనుసంధానం అనే మార్గా ల ద్వారా రూ.లక్ష కోట్ల ఆర్థిక సాయాన్ని వివరాలు 2లో

# ఇది పూర్తి మోసపు బడ్జెట్టే...: కెసిఆర్

- ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన భట్టిద
- రైతులకు ఈ బడ్జెట్ వెన్నుపోటే
- రుణమాఫీ, రైతు భరోసాలపై ఆంక్షలు వలయం
- ఒక్క కొత్త పథకమైనా ఈ బడ్జెట్ లో ఉందా..?
- వాస్తవాలకు దూరంగా కాంగ్రెస్ బడ్జెట్
- అంతా ట్రాష్, గ్యాస్..
- ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కెసిఆర్ వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25:** ఈ బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందంటూ మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. నేడు జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర రైతులను ఈ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందన్నారు. రైతు భరోసాలో ఆంక్షలు పెట్టపోతున్నట్లు చెప్పి వారి మోసాన్ని బయటపెట్టారన్నారు. ఒక్క పథకంపై కూడా స్పష్టత లేదని ధ్వజమెత్తారు. యాదవుల అభివృద్ధి కోసం తీసుకువచ్చిన గొర్రెల పెంపకం పథకాన్ని మూసివేసినట్లుగా అర్థం అవుతోందన్నారు. దళితబంధు పథకం ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమన్నారు. మత్స్యకారులకు కూడా భరోసాలేదన్నారు. ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం కూడా తేలేదన్నారు. మహిళలకు లక్షకోట్లు ఇస్తున్నట్లు అబద్ధాలు చెప్పారన్నారు. రుణాలను కూడా వాళ్లు ఏదో ఇస్తున్నట్లు చెప్పారని ఆరోపించారు.రైతులకు తాము ఇచ్చిన డబ్బులను ఏదో ఆగం చేశామని దురదృష్టకరమైన వ్యాఖ్యలు చేశారన్నారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ఫైర్ అయ్యారు. రైతులను, వృత్తి కార్మికులను ప్రభుత్వం వంచించిందన్నారు. వివరాలు 2లో




# ఇది నిజంగా గాడిద గుడ్డు బడ్జెట్టే: బండి సంజయ్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25:** హైదరాబాద్ గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో. కాంగ్రెస్ హామీల అమలు కూడా అంతే నిజమని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. నేడు ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆర్థిక మంత్రి చదివింది బడ్జెట్టా? అప్పుల పత్రమా? అన్నది అర్థం కావడం లేదన్నారు. ఆదాయం ఎలా సమకూర్చుకుంటారో బడ్జెట్‌లో చూపలేదని విమర్శించారు. ప్రభుత్వ భూములన్నింటినీ అమ్మాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే హామీల అమలు రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాదని తెలుస్తోందన్నారు.'కాంగ్రెస్/రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా?. గాడిద గుడ్డు పెట్టం ఎంత నిజమో.. కాంగ్రెస్ హామీల అమలు అంతే నిజమనడానికి ఈ బడ్జెట్ నిదర్శనం. ఆరు గ్యారంటీలకు బడ్జెట్‌లో నిధులెందుకు కేటాయించలేదు. ఆరు గ్యారంటీలు సహా హామీల అమలుపై చర్చ జరగకుండా కేంద్రాన్ని బద్నాం చేయాలనుకుంటున్నారా? కేటాయింపులకు సరిపడా ఆదాయం ఎక్కడి నుంచి నిధులు సమకూరుస్తారో బడ్జెట్ లో చూపకపోవడం విడ్డూరం. రూ. లక్షన్నర కోట్లతో నిర్మిస్తామన్న మూసీ రివర్ ఫ్రంట్ కు బడ్జెట్ లో పైసా కేటాయించని కాంగ్రెస్ నేతలా కేంద్రంపై విమర్శలు చేసేది? హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ కు మాటలు ఎక్కువని బడ్జెట్ చూస్తే అర్థమవుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చు పెడతారా?' అంటూ ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎస్‌సీఆర్ పీసీసీఎంగా కే. పద్మజ బాధ్యతల స్వీకరణ

2 లో

## మాజీ సీఎం కేసీఆర్‌కు కౌంటర్ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు...



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు.బడ్జెట్ ప్రసంగం పూర్తయ్యే వరకు కూడా అసెంబ్లీలో ఉండకుండా హడావుడిగా బయటకు వెళ్లి మీడియా పాయింట్ వద్ద ప్రెస్ మీట్ పెడితే ఎలా అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగం పూర్తిగా విని ఉంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో కేసీఆర్ కు అర్థమయ్యేదన్నారు. కేంద్రంలోని బీజేపీ నాయకులు చెప్పడంతో హడావుడిగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారని, అంతే హడావుడిగా ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వంపై విమర్శలు చేశారని ధ్వజమెత్తారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధుల కోసం నిన్న అసెంబ్లీలో పెట్టిన చర్చకు ఇంతే హడావుడిగా కేసీఆర్ వస్తే బాగుండేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కు రెస్ట్ తీసుకోమని ప్రజలు సమయం ఇచ్చారని సెటైర్ వేశారు. భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యుల ఫ్రెండ్లీ బడ్జెట్ అని అన్ని రంగాలకు,అన్నివర్గాలకుఈ బడ్జెట్లో ప్రాధాన్యత దక్కిందన్నారు మంత్రి.

## అంధ బాలికపై అత్యాచారం.. ప్రభుత్వం సీరియస్..




తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25:హైదరాబాద్ మాలక్ పేట అంధ ప్రాథమిక పాఠశాల, B బ్లాక్ హాస్టల్ ను గురువారం తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య సందర్శించారు. జులై 7న స్కూల్లో అంధ విద్యార్థినిపై జరిగిన అత్యాచార సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. కారకులైన వారిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిపై తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## అంకెల గారడీ తప్ప బడ్జెట్‌లో ఏమి లేదు: కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి ఫైర్

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25: రాష్ట్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏమీ కనిపించడం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అభూత కల్పన, అంకెల గారడీ, ఆర్భాటం, సంతుష్టీకరణ తప్ప బడ్జెట్‌లో ఏం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని అన్నారు. ప్రతి ఏడాది రైతులకు సీజన్ ముందు ఇవ్వాల్సిన పెట్టుబడి సాయానికి బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని అన్నారు.బడ్జెట్ మొత్తంలో ఆసరా పెన్షన్ల ప్రస్తావనే లేదని కిషన్ రెడ్డి అన్నారు. పింఛన్లు పెంచుతామని మోసం చేశారని మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని.. కానీ బడ్జెట్‌లో ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. దళిత సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ.21,072 కోట్ల నుంచి రూ.7,638 కోట్లు తగ్గిపోయిందని, గిరిజన సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ. 4,365 కోట్ల నుంచిరూ. 3,969 కోట్లకు తగ్గిపోయిందని తెలిపారు. మొత్తం ప్రపంచం ఏమైపోయినా ఫర్వాలేదు.. కానీ మైనారిటీల సంతుష్టీకరణ మాత్రమే మాకు కావాలనే కాంగ్రెస్ ఆలోచన మరోసారి ఈ బడ్జెట్‌లో బట్టబయలైందని అన్నారు. 2023-24లో రూ.2వేల కోట్లుగా ఉన్న మైనార్టీ సంక్షేమ నిధులను.. ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.3,003 కోట్లకు పెంచారు. అంటే ఒక్క ఏడాదిలోనే 30% కోటా బడ్జెట్ పెంచేశారని తెలిపారు.మహిళలకు డ్వాక్రా రుణాలు ఇస్తామని గొప్పగా ప్రస్తావించారని.. కానీ అది ఇప్పటికే ఉన్నదని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీలు అన్నారని.. దాని ఊసే లేదని మండిపడ్డారు. విద్యా నిధి పథకం కింద రూ.5 లక్షల సాయం చేస్తామన్నారని.. దాని ప్రస్తావన కూడా లేదన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.. అదీ లేదని పేర్కొన్నారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ద్వారా రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని కిషన్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలేమిటో.. నిధులు ఎలా సమకూర్చుకుంటారో ప్రభుత్వం బడ్జెట్‌లో చూపించలేదని కిషన్ రెడ్డి అన్నారు. ఆదాయం కోసం ప్రభుత్వ భూములనుఅమ్మాలనిచూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.



# రంగరంగ ఉత్పత్తుల తయారీపై రూ.1,000 కోట్ల పెట్టుబడి పెడుతున్న 'వెమ్ టెక్నాలజీస్': మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25: రక్షణరంగ పరికరాల ఉత్పత్తి సంస్థ 'వెమ్ టెక్నాలజీస్' మొదటి దశ ప్రాజెక్టులో వెయ్యి కోట్ల పెట్టుబడులు పెడుతోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. జహీరాబాద్ నిమ్జ్ (National Investment and Manufacturing Zones -NIMZ)లో 511 ఎకరాల్లో ఏర్పాటవుతున్న ఈ సమీకృత ఉత్పాదన కేంద్రం వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ట్రయల్ ప్రొడక్షన్ కు సిద్ధమవుతుందని తెలిపారు. మొదటి దశ పూర్తయితే వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని శ్రీధర్ బాబు వివరించారు. గురువారం నాడు సచివాలయంలో 'వెమ్ ఇండస్ట్రీస్' ప్రతినిధులు మంత్రితో సమావేశమయ్యారు. కేటాయించిన భూమిలో ఇంకా స్వాధీనం చేయాల్సిన 43 ఎకరాలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి శ్రీధర్ బాబు సూచించారు. ఉత్పత్తి ప్రారంభించడానికి అవసరమైన 33 కె.వి విద్యుత్తు లైన్లను నాలుగు నెలల్లో ఏర్పాటు చేసి సరఫరా ప్రారంభించాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు మధ్యలో నుంచి వెళ్తున్న రోడ్లను ప్రత్యామ్నాయ మార్గాల్లో నిర్మించాలని అన్నారు. పాత విద్యుత్తు లైన్లు, ఆప్టిక్ ఫైబర్ కేబుళ్లు, గ్రామీణ మంచినీటి సరఫరా లైన్లను మళ్లించాలని సూచించారు. సమావేశంలో వెమ్ టెక్నాలజీస్ సిఎండీ వి. వెంకటరాజు, సంస్థ ప్రతినిధులు ఆర్ ఎస్ ఎస్ రావు, కె.రంగరాజు, ఆర్.వి.రమణ, డివిఎస్ రాజు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంత్రి, టీజీఐఐసి ఎండీ విష్ణువర్దన్ రెడ్డి, తెలంగాణా ట్రాన్స్ కో డైరెక్టర్ జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'బట్టి' పద్దు @ రూ.2,91,159 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తామని వెల్లడిం చారు.ఈ పథకం ద్వారా మహిళ లకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి, నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు బ్రాండింగ్, మార్కెటింగ్ లలో మెలకువలు పెంపొందించే విధంగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం ఉమ్మడి ప్రాసెసింగ్ కేంద్రాలతో పాటు ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక చిన్న తరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏటా 5వేల గ్రామీణ సంఘాలకు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలకు లబ్ధి చేకూరే విధంగా కార్యచరణ చేపట్టి, రాబోయే ఐదేళ్లో 25వేల సంస్థలకు విస్తరించడానికి కృషి చేస్తామని చెప్పారు.డబుల్ బెడ్రూం ఇండ్లను త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు భట్టి అసెంబ్లీలో ప్రకటించారు. ధాన్యం సేకరణ కేంద్రాలను పెంచామని, మరింత ఆధునీకరణకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఇక రేషన్ బియ్యం అక్ర మాలకు పాల్పడిన రైసు మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకున్నామన్నారు.

## ఇది పూర్తి మోసపు బడ్జేట్టే...: కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలు ఏంటనే అంశాలపై ప్రకటన లేదన్నారు. చిల్లర మల్లర ప్లాట్ ఫామ్ స్పీచ్ లాగా ఉంది తప్పా.. బడ్జెట్ ప్రసంగంలా లేదన్నారు. ప్రభుత్వం తమ లక్ష్యం, టార్గెట్ ఏంటో చెప్పలేదన్నారు. ఇది పేదల, రైతులతో సహా ఎవరి బడ్జెట్ కాదన్నారు. భవిష్యత్ లో ఈ అంశంపై చీల్చిచెండాడుతామన్నారు.బడ్జెట్ లో రైతు భరోసా ప్రస్తావనే లేదు. రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారన్నారు. ఈ బడ్జెట్ లో అన్ని వర్గాలకు నిరాశే మిగిల్చిందన్నారు కెసిఆర్.. ఆర్థిక మంత్రి వొత్తి వొత్తి పలకడం తప్ప కొత్తగా ఏమీ లేదన్నారు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇవ్వాలని అనుకున్నామని, అయితే వారు మాత్రం ఆ లోపలే అన్ని అబద్దాలు చెబుతూ కాలక్షేపం చేయడంతోనే తాము నోరు విప్పాల్సి వచ్చిందన్నారు.. బడ్జెట్ వాస్తవానికి చాలా దూరంగా ఉందంటూ ఇది రైతు శుత్రు ప్రభుత్వంగా మారిందన్నారు.కాగా, . ప్రధాన ప్రతిపక్ష నేతగా తొలిసారి అసెంబ్లీకి కేసీఆర్ హాజరయ్యారు.

## దశ, దిశ లేని బడ్జెట్

- అంతా ఆత్మస్తుతి, పరనింద.. రాష్ట్రానికి ఇది తిరోగమనమే
- మహాలక్ష్మికి మహా నిరాశ.. ఆటో కార్మికులకు మొండి చేయి
- అప్పుల భారం.. భూముల విక్రయం.. రుణమాఫీకి నిధులేవి?
- ఆరు గ్యారెంటీల్లేవ్.. అంకెల గారడే : హరీశ్‌రావు



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25: రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పూర్తిగా ఆత్మస్తుతి, పరనిందగా ఉందని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వ మొదటి బడ్జెట్ దశ దిశ లేకుండా ఉందని, ఇది రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నడిపే బడ్జెట్ అని అభివర్ణించారు. ఏడాదిలో 2 లక్షలు ఉద్యోగాల ప్రస్తావనే లేదని, ఆరుగ్యారంటీలను పూర్తిగా మరిచిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని నిందించారని, భట్టి 57 వేల కోట్లు అప్పు తెస్తామన్నారని.. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చినదానికంటే 17 వేల కోట్లు ఎకువ అని చెప్పారు. మహాలక్ష్మి పథకంపై బడ్జెట్ మహా నిరాశ కలిగించిందని, కోటి మంది మహిళలు నెలకు రూ. 2500 కోసం ఎదురుచూస్తున్నారని, ఎనిమిది నెలల్లో మహిళలకు రూ.20వేల కోట్లు ప్రభుత్వం బకాయి పడ్డదని చెప్పారు. ఆసరా పింఛను రూ. 4 వేలు ఇస్తామని బాండు పేపర్ మీద రాశారని, మరి బడ్జెట్లో ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, స్కూటీలు ఇస్తామన్నారని వాటి ప్రస్తావన ఏదని నిలదీశారు. కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రస్తావన కూడా లేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పి మొండిచేయి చూపారని, చేనేత కార్మికులకు గుండు సున్నా చూపారని ఆవేదన వ్యక్తంచేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును వృథా ప్రయత్నంగా చూపించే కుట్ర జరుగుతోంది.. కేటీఆర్



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25: కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలించేందుకు బయల్దేరిన బీఆర్ఎస్ నేతల బృందం కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్‌ను పరిశీలించింది. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లెవల్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు సాయంతో పంజాబ్‌ను తలదన్నేలా తెలంగాణ ధాన్యం పండించిందని గుర్తుచేశారు. ప్రతినీటి బొట్టును ఒడిసిపెట్టాలన్న సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని తెలిపారు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టును వృథా ప్రయత్నంగా చూపించే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు ఎనిమిది నెలలుగా ప్రయత్నం జరుగుతుందని మండిపడ్డారు. రాజకీయ కక్షలు పెట్టుకుని రైతులను ఆగం చేయవద్దని సూచించారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.ఈ ఏడాది 45 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని అధికారులు చెబుతున్నారని అన్నారు. కాబట్టి నీళ్లు వృథా పోకుండా వెంటనే రిజర్వాయర్లను నింపాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోవడంతో కన్నెపల్లి పంప్‌హౌస్ దగ్గర 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు కిందకు వృథాగా పోతుందని ఇంజనీర్లు చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం రిజర్వాయర్‌లో 240 టీఎంసీల నీళ్లను నింపుకోవచ్చని తెలిపారు. అంటే 24 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

## మరో రెండు రోజులు వానలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్: వాతావరణశాఖ

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25: రాష్ట్రంలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. రాష్ట్రంలో వారం రోజులుగా ఎడతెరిపినివ్వకుండా వానలు కురుస్తున్నాయి. దీంతో వాగులు పొంగి పొర్లుతుండగా, జలాశయాలు నిండుకుండలా మారాయి. ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద అల్పపీడనం ఏర్పడి, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా కొనసాగుతున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ ప్రభావం ఉత్తర తెలంగాణ జిల్లాలపై ఉంటుందని తెలిపారు.ఆసిఫాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఎల్లోఅలర్ట్ జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 1 నుంచి గురువారం వరకు సాధారణం కంటే 30 శాతం అధిక వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. గురువారం వరకు 312.2 మి.మీ సాధారణ వర్షపాతం కురియాల్సి ఉండగా, ఇప్పటి వరకు 407.3 మి.మీ వర్షపాతం నమోదైంది. గత 24 గంటల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలంలో అత్యధికంగా 4.34 సెం.మీ వర్షపాతం నమోదైంది.



## ఎస్‌సీఆర్ పీసీసీఎంగా కే. పద్మజ బాధ్యతల స్వీకరణ



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25: సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పీసీసీఎం) గా కే పద్మజ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇండియన్ రైల్వేస్ ట్రాఫిక్ సర్వీస్ 1991 బ్యాచ్ అధికారి. దక్షిణ మధ్య రైల్వేలో పీసీసీఎంగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళా అధికారి. బ్యాచిలర్ ఆఫ్ సైన్స్, బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో ఆమె పట్టభద్రురాలు. ఇంతకు ముందు ఆమె దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్లానింగ్ మేనేజర్‌గా పనిచేశారు. భారతీయ రైల్వేలో కే పద్మజ 30 ఏండ్లకుపైగా విశిష్టమైన కెరీర్ కొనసాగించారు. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్‌లో అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ అండ్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (కోల్, గూడ్స్ ), సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్, గుంతకల్ డివిజన్‌లో డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్, పీఆర్ఎస్, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అండ్ సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గా పనిచేశారు.అటుపై రైల్ నిలయం ప్రధాన కార్యాలయంలో ఆమె డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ (కోచింగ్), చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (జనరల్), చీఫ్ ప్యాసింజర్ ట్రాఫిక్ మేనేజర్, చీఫ్ ఫ్రైట్ ట్రాఫిక్ మేనేజర్ అండ్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఫర్ ప్యాసింజర్ సర్వీసెస్ తదితర కీలక పదవులు నిర్వహించారు. గోదావరి ఫర్టిలైజర్స్ (రవాణ) సలహాదారుగా, కాంకర్ జనరల్ మేనేజర్ (హైదరాబాద్)గా పని చేశారు. ఇంకాఅదనంగా దక్షిణ మధ్య రైల్వే గైడ్స్ రాష్ట్ర కమీషనర్‌గా, దక్షిణ మధ్య రైల్వే హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శిగా, దక్షిణ మధ్య రైల్వే లలిత కళా సమితి సికింద్రాబాద్ విభాగం ప్రెసిడెంట్, దక్షిణ మధ్య రైల్వే ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## 15 లీటర్ల గుడంబాను సీజ్ చేసిన ఎస్సై సిహెచ్.నగేష్

**- ఏపూరు గ్రామంలో పోలీస్‌ల ఆధ్వర్యంలో గుడుంబా రైడ్స్**




**తొలి అక్షరం/పెద్దగూడూరు,జూలై25:** మహబూబాబాద్ ఎస్పీ అయినా సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏపూరు గ్రామంలో గుడుంబారైడ్స్ నిర్వహించడం జరిగింది.ఈ రైడ్సులో భాగంగా సుమారు 250లీటర్ల జాగిరి వాష్ ను ధ్వంసం చేసి 15లీటర్ల గుడంబాను సీజ్ చేసి ముగ్గురు పై కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎస్సై సిహెచ్.నగేష్ తెలిపారు.

## ఎస్వైచ్సిపిసి మండల సహాయ కార్యదర్శిగా దార కుమారస్వామి నియామకం



**తొలి అక్షరం/చెన్నారావు(నర్సంపేట),జూలై25:** దుగ్గొండి మండల సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల సహాయ కార్యదర్శిగా దార కుమారస్వామిని నియమిస్తున్నట్లు మండల అధ్యక్షుడు గూడపు అమరేందర్ ప్రధాన కార్యదర్శి నామిండ్ల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు దార కుమారస్వా మిని మండల సహాయ కార్యదర్శి గా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో ఎక్కడైతే చట్టాలు అబాసుపాలౌతాయో అక్కడ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ప్రతినిధులుగా తాము ప్రశ్నిస్తామన్నారు.ఏసమాచారమైనా పౌరులు అడిగితే ఏ అధికారి అయినా 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలని అన్నారు.ఇవ్వని ఎడల ఆ అధికారులపై 2005 సమాచార హక్కు చట్టం ద్వారా వారిపై కేసులు నమోదు అయ్యేలా చర్యలు చేపట్టవచ్చున్నారు.ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల ఉపాధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో రైతుల సంక్షేమానికి పెద్దపీట

**- ఇనుగుర్తి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల నరేష్**



**తొలి అక్షరం/ ఇనుగుర్తి, జూలై25:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు పెద్దపీట వేసిందని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల నరేష్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ పూర్తిస్థాయి బడ్జెట్ రూ.2,91,191కోట్లు కాగా అందులో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.72,659 కోట్లు కేటాయించడం వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో తెలుస్తుందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క,మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్న వయసులో పెద్ద ఆలోచన

**- రోడ్డుపై గుంతలు పూడ్చిన విద్యార్థులు**

**తొలి అక్షరం/మరిపెడ,జూలై25:** ప్రధాన రహదారి ఎల్లంపేట చిన్న గూడూర్ రోడ్డు పై గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు.ఇది గమనించిన విద్యార్థులు గండి శివ,వి.సాయిరాం, వి.తరుణ్,జి.సాయి తేజ,కే.లికేష్, అండ్ ప్రభాస్ విద్యార్థులందరూ గురువారం శ్రమదానం చేశారు. ఎల్లంపేట, చిన్న గూడూరు వెళ్లే రహదారిపై ఏర్పడిన గుంతలతో కార్మికులు, ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారు.గురువారం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులు కింద పడి గాయాల పాలయ్యారన్నారు.దీంతో శ్రమ దానం చేసి సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చినట్లు తెలిపారు.దీంతో విద్యార్థుల్ని పలువురు అభినందించారు.



# మరిపెడ స్కూల్లో నూతన సభ వేదికకు పనులు ప్రారంభం

**- విద్య హెర్బ్స్ సహకారంతో విద్యాలయానికి వేదిక ఏర్పాటు**





**తొలి అక్షరం/మరిపెడ,జూలై25:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సభాకార్యక్రమాలు నిర్వహించుటకు గాను సభావేదిక ను 'విద్య హెర్బ్స్ ఆర్లగడ్డ తండా మరిపెడ వారి సహాకారంతో ఈ రోజు భూమిపూజ నిర్వహించి నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించటం జరిగింది.ఈ సంధర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ..విద్యాలయాల అభివృద్దికి గాను విద్య హెర్బ్స్ వారు చేస్తున్న సహాకారం మరువలేనిదని, పాఠశాలకు సభావేదిక నిర్మాణం తో పాటు,సౌండ్ సిస్టమ్,విద్యార్థులకు టై,బెల్టులు పంపిణి చేయుటకు గాను వారు ముందుకు రావటం హర్షణీయమని,విద్య హెర్బ్స్ వారి స్ఫూర్తి తో దాతలు విద్యాలయాల అభివృద్దికి ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్య హెర్బ్స్ ఫౌండర్,ప్రెసిడెంట్ కే. .శ్యామ్ ప్రసాద్,జనరల్ మేనేజర్ ఎస్.రాజేష్,డిప్యూటీ మేనేజర్ అడ్మిన్ శివ,నాగ మల్లేశ్వర, ఉపాధ్యాయులు జనార్దనా చారి,దేవులా, నెహ్రూ, స్వప్న, ప్రకాష్,శౌరీ, లెనిన్,ప్రసాదరావు,సారయ్య,జహెదా బేగం,సురేష్, బాబురావు,అనిత,రాజకుమారి,సుధ,మంజుశ్రీ లు పాల్గొన్నారు.

# మహిళల జీవితాలను నాశనం చేసే బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

**- ఐద్వా ఖమ్మం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి**






**తొలి అక్షరం/ఖమ్మం,జూలై24:** మహిళల జీవితాలను నాశనం చేసే బెల్టు షాపులను ఎత్తివేయాలని ఐద్వా ఖమ్మం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఖమ్మం త్రీ టౌన్ లో ఖమ్మం 3 టౌన్ ఐద్వా మహాసభ జరిగింది.ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా ఎర్ర సుకన్య, బండారు సునీత వ్యవహరించారు.మహాసభ కంటే ముందుగా మహిళా సంఘం జెండాను ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ ఆవిష్కరించారు. అనంతరం కార్యదర్శి నివేదికను ఖమ్మం 3టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగు సులోచన ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ ఉపన్యాసంలో ఐద్వా ఖమ్మం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ...ఈ రాష్ట్రంలో మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా వితంతువులకు వృద్ధులకు రూ.4000 పింఛను ఇవ్వకుండా అలాగే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 రూపాయలు ఇవ్వకుండా చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పి అవి కూడా ఇవ్వకుండా ప్రభుత్వం మేనవేశాలు లెక్క వేస్తుంది కనీసం ఈ అసెంబ్లీ సమావేశాలలో అయినా ఈ సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ఆశిస్తే వాటికి ఏమాత్రం కూడా అవకాశం ఇవ్వకుండా బడ్జెట్ ని కేటాయించడం జరిగింది.దేశంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కేటాయిస్తాం అని చెప్పి కేటాయించకుండా అలసత్వం ప్రదర్శిస్తా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఆమె కోరారు.అలాగే 500 రూపాయలకే గ్యాస్ కూడా చాలామంది కుటుంబాలకు సబ్సిడీ రావడం లేదు.మరల ఆ కుటుంబాల దగ్గర దరఖాస్తులు తీసుకొని గ్యాస్ సబ్సిడీ వచ్చేటట్లు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకులు షేక్ మెహరీన్నాబేగం,బాగం అజిత,ఓజేనేపల్లి కనకమహాలక్ష్మి,భూఖ్య సుభద్ర,రంగు పుష్పావతి, తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు 10 నెలల నుంచి జీతాలు లేవు తక్షణమే ఇవ్వాలి

**- మండల అధ్యక్షులు భూక్యా నరేష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), జూలై25:** నెక్కొండ మండలంలోని పలు గ్రామపంచాయతీ పరిధిలోని పనిచేస్తున్న కార్మికులకు 10 నెలల నుంచి జీతాలు లేక త్రివ ఇబ్బందులను గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం మండల పంచాయతీ అధికారి ఎంపీ ఓ.సునీల్ కుమార్ కు వేతనాలను ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా భూక్యా నరేష్ మాట్లాడుతూ... ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం పనిచేస్తున్న సిబ్బంది చాలిచాలని వేతనాలతో పనిచేయడం జరుగుతుంది.పంచాయతీ ఉద్యోగులుకు వేతనాలు లేక దుర్భర పరిస్థితిఎదుర్కొంటున్నారని పెండింగ్ వేతనాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ తక్షణమే ఎంపీడీవో చొరవ తీసుకొని పెండింగ్ జీతాలు ఇప్పించగలరని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వంగల శ్రీనివాస్,గజ్జల శివరాజు, పాషా రాధాకృష్ణ,కిషోర్,సతీష్,రాజు,కుమారస్వామి, కిషన్,భాస్కర్, సంతోష్, సంపత్, రామ్మూర్తి,జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో హామీల ప్రస్తావన ఎక్కడ...?

**- ఎన్నికల్లో గ్యారెంటీల గారడీ..అంకెల గారెడిలా మారింది**

**- బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్**



**తొలి అక్షరం/మరిపెడ,జూలై25:** ఎన్నికల్లో గ్యారంటీల గారడి ఇప్పుడు అంకెల గారడీలా మారిందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రోజు మరిపెడ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆత్మ స్తుతి పర నిందలా మారిందనీ,బడ్జెట్లో హామీల ప్రస్తావన లేదని,రాష్ట్రాన్ని తిరోగమన దిశలో బడ్జెట్ ఉందన్నారు.ఇచ్చిన హామీల ప్రస్తావన ఏ ఒక్కటి లేదనీ,అప్పులు తెస్తామని మళ్ళీ చెప్తుంది కాంగ్రెస్ తన మేనిఫెస్టో మర్చిపోయింది.2,500 మహిళలకు ఇస్తామని చెప్పడంతో కోటి మంది అక్క చెల్లెళ్ళు ఎదురు చూస్తున్నారు అన్నారు.8 నెలలుగా మహాలక్ష్మి కాస్త మహా నిరాశగా మారిందాని,ఆసరా పెన్షన్లపై సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో చెప్పారు 4వేల పెన్షన్ ఇప్పటిదాక ఇవ్వలేదు ఊదర గొట్టి బడ్జెట్లో హామీల ప్రస్తావనే పెట్టలేదాని,పేదల ప్రభుత్వం అన్న కాంగ్రెస్ ఎందుకు ఇవ్వటం లేదన్నారు.విద్యా భరోసా కార్డు,స్కూటీలు ఇస్తామన్నారు.బడ్జెట్లో దాని ఊసే లేదు,ఆటో కార్మికులు వృత్తి నమ్ముకొని ఆటో నడుపుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వారి పొట్ట కొట్టిందని,చేనేత కార్మికుల కొరకు ఎలాంటి ప్రస్తావన లేదన్నారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లు,రైతులు,చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి చీమ కట్టినట్టు కూడా ఉండటం లేదని బింగి రమేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేసే బడ్జెట్

**- బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు**

**- పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదిమెట్ల వెంకట్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై25:** ప్రజా ప్రభుత్వంగా ప్రజాదారణ తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ప్రజాపరిపాలన పరమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని,ఈ బడ్జెట్ పట్ల ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదిమెట్ల వెంకట్ హర్షం వ్యక్తం చేశారు.గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రభుత్వానకి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కాకుండా కాంట్రాక్టర్లకు మేలు చేసే విధానపరమైన బడ్జెట్ ఉండేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. నిత్యం ప్రజల కోసం,ప్రజా సంక్షేమం కోసం పాటు పడేది ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసే లక్ష్యంగా,అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా రాష్ట్ర మొదటి బడ్జెట్ ను సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి,ఆర్థికశాఖ మంత్రి బట్టి రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పోగులేటి శీనన్న కి ధన్యవాదాలు చెప్పారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజారంజక బడ్జెట్

**- ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు**

**- హర్షం వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మండల జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై25:** ప్రజా ప్రభుత్వంగా ప్రజాదారణ పొందుతున్న తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ప్రజాపరిపాలన పరమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని,ఈ బడ్జెట్ పట్ల ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ హర్షం వ్యక్తంచేశారు.గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందించిన బెల్లం శ్రీనివాస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కాకుండా కాంట్రాక్టర్లకు మేలు చేసే విధానపరమైన బడ్జెట్ ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. నిత్యం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటు పడేది ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు. ప్రజా సంక్షేమే లక్ష్యంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసే లక్ష్యంగా, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా రాష్ట్ర మొదటి బడ్జెట్ ను సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి,ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి అద్భుతమైన బడ్జెట్ ను రూపకల్పన చేశారని అన్నారు.రైతులను రాజులను చేయాలనే లక్ష్యంతో రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తంచేశారు.విద్యా, వైద్యం, మౌళిక వసతులకు ఎక్కువ నిధులను కేటాయించారని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఎక్కువ నిధులు కేటాయింపు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు.ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి కి, ఆర్థికశాఖ,డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, మంత్రివర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికి అభినందించాల్సింది పోయి ప్రతిపక్షపార్టీలు విమ్మర్శలు చేయడం సరైంది కాదన్నారు.వేల కోట్ల రూపాయలను అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుత పాలనతో ఆదాయం వైపు తీసుకెళ్ళి,2లక్షల91వేల159 కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టడం సాధారణ విషయం కాదన్నారు.భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశంలో బెస్ట్ రాష్ట్రంగా నిలుస్తుందన్నారు.

# పలు కుటుంబాలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ పరామర్శ

- పేద కుటుంబాలకు అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్
- ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు సహాయాన్ని అందిస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్
- ఇరు కుటుంబాలకు 50కేజీల చొప్పున బియ్యం నిత్యావసర వస్తువులు అందజేత





**తొలి అక్షరం/కేసముద్రం,జూలై25:** కేసముద్రం మండలం కల్వల గ్రామంలో బుధవారం చెక్కల పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు కూతుర్లు లక్ష్మీ,కట్టమ్మ, కుమారులు కట్టయ్య ఐలయ్య,మనుమలు వేణు వెంకటేష్ కుమార్ ముఖేష్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి సమ్మి గౌడ్ ఫౌండేషన్ సహాయ సహకారాలు ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉంటాయని భరోసా కల్పించారు.అదేవిధంగా కత్రోజు సోమయాచారి వెన్నుముక సర్జరీ కావడంతో ఆరోగ్యం కుదుట పడక ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి భార్య కళావతి, కొడుకు ప్రసాద్, కోడలు శ్రీలత, మనమరాళ్లు శివాని,సాత్విక లను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.పరామర్శించిన ఇరు కుటుంబాలకు 50 కేజీల బియ్యం,నెలసరి సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్ మాట్లాడుతూ..మండల కేంద్రంలో గాని, కల్వల గ్రామంలో గాని పలానా పేద కుటుంబాలు ఆపదలో ఉన్నారని తెలియజేస్తే చాలు వెంటనే వారి ఫౌండేషన్ తరపున ఆ కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని అలాంటి సేవా గుణం కలిగిన మంచి మనసున్న వ్యక్తి అని వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.అదేవిధంగా మండల సిపిఐ కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...ఏ కుటుంబం అయినా సరే ఆపదలో ఉందని తెలిస్తే వెంటనే స్పందించి వారికి సహాయాన్ని అందజేయడం వారి ఉన్నతమైన వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు గంటా బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ..వారి నిస్వార్థమైన సేవలు మండల కేంద్రంలో ప్రతి కుటుంబానికి అందుతున్నాయని ఇలాంటి వ్యక్తి ఏ పదవులు లేకపోయినా ఏది ఆశించకుండా తను చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య,ఎర్రం శెట్టి అశోక్,గండి వీరేందర్ గౌడ్ కొండేటి కళాధర్, గంట సుధాకర్ రెడ్డి,పోడేటి దినేష్, కొంతం శ్రీనివాస్, ఆకుల సుధాకర్,బేతు అశోక్, చింతనూరి రాజయ్య,బొగ్గుల చంద్రశేఖర్ సామల చందు,డొనికని యుగంధర్,చిలుకూరి రాజు,సుంకరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్మిత సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి

- గవర్నర్కు లేఖ రాసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఫరెంట్లీ ఎబిల్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై25:** ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై దివ్యాంగుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం అట్రాసిటీ కేసు నమోదు చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఫరెంట్లీ ఎబిల్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ పి రాజశేఖర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, డిజిపికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ కు లేఖ రాశారు. స్మిత సబర్వాల్ ఉద్దేశపూర్వకంగానే వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమానత్వ స్ఫూర్తికి దివ్యాంగుల మానసిక శారీరక సామర్థ్యాలపై అభద్రత భావాన్ని కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన ఐఏఎస్ అధికారి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి వైఖరికి మూలమైన అధికారి స్మిత సబర్వాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ కు విజ్ఞప్తి చేశారు.

# వంద పడకల ఆసుపత్రికై 29న మహా ధర్నాను జయప్రదం చేయండి

- అఖిలపక్ష నాయకుల డిమాండ్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై25:** తిరుమలాయపాలెం మండల కేంద్రం లో మంజూరైన వంద పడకల హాస్పటల్ ను తిరుమలాయపాలెం లోనే కొనసాగించాలని కోరుతూ మూడోరోజు రిలే నిరాహార దీక్షలు 29వ తారీఖున జరిగే మహా ధర్నాకు తరలిరండి అఖిలపక్షాల నాయకుల పిలుపు మండల కేంద్రంలో 100పడకలో ఆస్పటల్ 2023 ఆగస్టులో మంజూరు అయినదని ఈ హాస్పటల్ ను కూసుమంచి తరలించాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని కోరుతూ గత వారం రోజులుగా అనేక రూపాలలో అఖిలపక్ష నాయకులు ఆందోళన నిర్వహిస్తున్నారు.రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకోవడం జరిగింది.ఈ దీక్ష శిబిరాలనుదేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్,కొమ్ము పుల్లయ్య,బిఆర్ఎస్ మండల నాయకులు గంటా కృష్ణ,గుగ్గిల అశోక్ పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా అఖిలపక్ష నాయకులు ఉద్యమం చేస్తున్న ఈ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టుగా లేదని యొక్క సమస్యను పట్టించుకున్న నాధుడు లేదని ఇప్పటికైనా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఈ నెల 29వ తేదిన మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ యొక్క ధర్నాకు వేలాదిమంది ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ధర్నా కార్యక్రమం సంబంధించి గ్రామ గ్రామాన ప్రజలందరినీ చైతన్యవంతం చేసి గ్రూప్ మీటింగ్ ల ద్వారా బైకు ప్రచార ద్వారా ఈ యొక్క ప్రభుత్వ చర్యలను ఎండగడుతున్నట్లు వారు తెలిపారు. ఈ మహా ధర్నాలోపు మంత్రి స్పందించకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కొలిచలం స్వామి,పద్మనాభుల సుధాకర్,మద్దిలేని శ్రీనివాస్,కశః బియ్యంపి జిల్లా అధ్యక్షుడు మట్టి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారుగొర్రెపాటి రమేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం బీఎస్పీ నాయకుల కొమ్ము పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**తొలి అక్షరం/కోరుట్ల, జులై 25:** అడిషనల్ కలెక్టర్ శ్రీ గౌతం రెడ్డి మెట్ పల్లి ఇందిరానగర్ లోని జిల్లా పరిషత్ ప్రాథమిక ను పరిశీలిం చినారు హెడ్మాస్టర్ తాహెర్ ద్వారా స్కూల్ వివరాలు అడిగి తెలుసు కున్నారు స్కూల్లో ఉన్న వంట గదులను బాత్రూంలను పరిశీ లించారు బాత్రూంలో ఎప్పటిక ప్పుడు శుభ్రంగా ఉంచాలని స్కూల్ వివరాలు వెంటనే పంపించాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్,ఎంపీడీవో,ఎంపీ ఓ ,ఇంచార్జ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ముజీబ్ అనిల్ అశోక్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం

- నాటు సారాయి కేంద్రాలపై పోలీసుల దాడులు





**తొలి అక్షరం/కేసముద్రం,జూలై25:** కేసముద్రం మండలంలోని కల్వల శివారు గాంధీపురం వెంకట్రాం తండాలో నాటు సారాయి కేంద్రాలపై పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ.. ఈ దాడులలో 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు, 70 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో నెక్కొండ మండలం పెద్దకోర్పోలు శివారు రేకుల తండాకు చెందిన ఓ వ్యక్తి అక్రమంగా గుడుంబాను విక్రయిస్తున్న ట్లు అతని వద్ద ఉన్న 50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మార్పు వచ్చేదాకా గుడుంబా స్థావరాలపై దాడులు జరుగుతూనే ఉంటాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రాం నాథ్ కేకన్ ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని మండలంలోని ఆయా గ్రామాలు, తండాలలో విద్యావంతులు యువత మా ప్రయత్నంలో కలిసి రావాలని పరిసర ప్రాంతాల్లో గుడుంబా కట్టడికి మాతో కలిసి కదలాలన్నారు .అక్రమంగా నాటు సారాయి తయారీ విక్రయాలు నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై కృష్ణమూర్తి,హెడ్ కానిస్టేబుల్ రమేష్,కానిస్టేబుళ్లు రాజు,వెంకన్న,హైమ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# 28న రాయల చంద్రశేఖర్ సంతాప సభ



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై25:** జూలై 16న ఖమ్మంలో రైలు ప్రమాదంలో చనిపోయిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు రాయల చంద్రశేఖర్ సంతాప సభ జూలై 28న ఖమ్మంలో జరుగుతుందని ఆ పార్టీ కేసముద్రం మండల కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి అన్నారు. నేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... 50 సంవత్సరాలుగా విప్లవోద్యమంలో పనిచేసిన రాయల చంద్రశేఖర్ అకాల మరణం భారత విప్లవజమానికి తీరని లోటు అని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న వర్గ పోరాటాలలో అఖిల భారత స్థాయి నాయకుడిగా ఎదిగిన రాయల చంద్రశేఖర్ అనేకమంది విప్లవకార్లకు స్ఫూర్తిగా మార్గదర్శకంగా నిలిచాడన్నారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పై ఉద్యమించటానికి సిద్ధం కావాలని అందుకు రాయల చంద్రశేఖర్ జీవితం ఆచరణయోగ్య మై నాదన్నారు. ఖమ్మంలో జరిగే సంతాప సభకు మాస్ లైన్ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాకూర్,రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కేంద్ర నాయకులు కేజీ రామచందర్,కే రమా,కెచ్చల రంగారెడ్డి, పాయం చిన్న చంద్రన్న తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు.ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో జరుగు సంతాప సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ నాయకులు కందాల రంగయ్య,భూక్య బిక్షం,సుధాకర్, లక్ష్మి,వెంకటమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ కౌన్సిలింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం



**తొలి అక్షరం/మంథని,జులై 25:** 2024 -25 విద్యా సంవత్సరానికిగాను పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల (బాలుర) మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలుర) పెద్దపల్లి(సుల్తానాబాద్) కళాశాలల యందు ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపీసీ గ్రూపులలో మొదటి సంవత్సరంలో మిగిలిన ఖాళీలను భర్తీ చేయుటకు గాను స్పాట్ కౌన్సిలింగ్ ను ఈ నెల 27 న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) పెద్దపల్లి సుల్తానాబాద్లో నిర్వహిస్తారని మంథని గురుకుల పాఠశాల కళాశాల బాలురు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు బాలురు 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కాగలరని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా నడపబడుతున్నటువంటి గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఒక ప్రకటనలో సూచించారు.

# ఆత్మీయ వీడ్కోలు సమావేశం



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై25:** పాపన్నపేట మండల కేంద్రమైన యుపిఎస్ పాఠశాల ఆర్కెల నందు తమ తోటి ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అనిల్ కుమార్ దుర్గా రాములు ఉపాధ్యాయులకు,ప్రధానోపాధ్యాయురాలు వడ్డేపల్లి సంధ్య,సిఆర్పి సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు లిఖిత,శ్వేత,సువర్ణ,వివో భూలక్ష్మి ,ఆత్మీయ వీడుకోలు సమావేశం జరిపి ఉపాధ్యాయులకు సన్మాన సభ ఏర్పాటు చేసి ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు నిర్వహించారు.

# మీసేవ కేంద్రంలో ప్రజలంతా డిజిటల్ పేమెంట్ చేయాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై25:** మీసేవ కేంద్రాల్లో ప్రజలంతా డిజిటల్ పేమెంట్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు.ఆయన గురువారం సాయంత్రం పాపన్నపేట,టేక్మాల్ మండల కేంద్రాలలోని మీ సేవ కేంద్రాలను ఆకస్మికంగా తనికి చేశారు ఈ సందర్భంగా ఆయన మీ సేవ కేంద్రాల పనితీరును అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, ఈఎస్‌డీ నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ పేమెంట్ విధానాన్ని పరిశీలించి ప్రజలందరూ క్యాష్‌లెస్ డిజిటల్ పేమెంట్ చేయాలని సూచించారు.దీనివలన ప్రజలు ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.మీసేవ నిర్వాహకులు ఈఎస్‌డీ ఆదేశాల మేరకు రెవెన్యూ సర్వీసులకు సంబంధించి సరియైన పత్రాలు మాత్రమే జతపరచాలని, లేదంటే నూతనంగా ప్రవేశపెట్టిన ఓసిఆర్ (ఆప్షన్ చారెక్టర్ రికగ్నిషన్) విధానం ద్వారా తిరిగి మీ లాగిన్ లోకి వస్తాయని తెలిపారు.ఇకముందు తనతోపాటు సంబంధిత అధికారులు ఏ సమయంలోనైనా ఆకస్మిక తనిఖీలు చేస్తారని, జిల్లాలో ఉన్న అన్ని మీసేవ సెంటర్లు ఈఎస్‌డీ గైడ్లైన్స్ ప్రకారం నడుచుకుంటూ ప్రజల దగ్గర మీసేవ మరియు ప్రత్యేకంగా ధరణి సర్వీసులకు ఎలాంటి అదనపు రుసుము తీసుకోకుండా నడపాలని హెచ్చరించారు.లేకపోతే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డు సేవలను సద్వినియోగం చేసుకోండి

**తొలి అక్షరం/మంథని,జులై 25:** కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం ఇస్తున్న లేబర్ కార్డులను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ దుబాసి రవీందర్ తెలిపారు. ఇక్కడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా పని చేసిన హేమలత పెద్దపెల్లికి బదిలీ పై వెళ్లడంతో ఆమె స్థానంలో దుబాసి రవీందర్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డు సేవల గురించి మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా కార్యాలయానికి వచ్చి సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.కార్మిక శాఖ అందజేసే లేబర్ కార్డు ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని కార్మికులు తప్పని సరిగా లేబర్ కార్డు పొంది ఉండాలని ఆయన పేర్కొన్నారు.






# ప్రపంచకప్ గెలవడంతో జెర్సీలో కీలక మార్పు..

జూలై 27 నుంచి భారత్–శ్రీలంక మధ్య టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లు పల్లెకెలెలో జరగనున్నాయి. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియా జెర్సీలో భారీ మార్పు జరిగింది. ఇప్పటికే శ్రీలంక చేరుకున్న టీమిండియా.. నెట్స్ ప్రాక్టీస్?లో దూకుడు పెంచారు. సూర్యకుమార్ యాదవ్ బృందం ఆతిథ్య జట్టుతో తలపడనుంది. సిరీస్ ఆరంభానికి రెండు రోజులు ఉండనగా భారత ఆటగాళ్లు కొత్త జెర్సీలతో ఫొటోలకు పోజిచ్చారు. పేసర్లు మహ్మద్ సిరాజ్, ఖలీల్ అహ్మద్‌లు రెండు స్టార్లతో కూడిన జెర్సీ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ జెర్సీపై రెండు నక్షత్రాలు ఉన్నాయి. మొన్న గెలిచిన వరల్డ్ కప్ ట్రోఫీతో మరో స్టార్ జెర్సీపై ముద్రించారు. ఇంతకుముందు ఒక వరల్డ్ కప్ ట్రోఫీ గెలుపొందగా.. తాజాగా కరేబియన్ గడ్డపై సౌతాఫ్రికాను ఓడించి టైటిల్ సాధించింది టీమిండియా. ఈ క్రమంలో.. రెండు విజయాలకు గుర్తుగా మరో స్టార్ ను జెర్సీపై యాడ్ చేశారు. లంకేయులతో జరుగనున్న టీ20 సిరీస్‌లో టీమిండియా టూ స్టార్ జెర్సీని ధరించి బరిలోకి దిగనుంది. కాగా.. ఇంతకముందు ఎంఎస్ ధోని సారథ్యంలో 2007లో భారత్ ఛాంపియన్ అవతరించింది. అప్పుడు జెర్సీపై ఒక స్టార్ ఉంది. తాజాగా రోహిత్ సారథ్యంలో టీ20 వరల్డ్ కప్ గెలుపొందగా మరో స్టార్?ను ముద్రించారు. అయితే.. ఈ స్టార్ ను తెచ్చిపెట్టిన రోహిత్, విరాట్ కోహ్లీ ఈ జెర్సీలు ధరించలేరు. ఎందుకంటే.. వారు టీ20 వరల్డ్ కప్ గెలవగానే టీ20 అంతర్జాతీయ మ్యాచ్?లకు రిటైర్మెంట్ ప్రకటించారు.

# ఐసీసీ మాస్టర్ ప్లాన్.. ఆగస్టులో భారత్- పాకిస్థాన్ జట్ల మధ్య చర్చలు..!

ఐసీస ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 2025 (ఛాంపియన్స్ ట్రోఫీ 2025)లో పాకిస్తాన్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్ కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు తేదీల కోసం ముసాయిదాను సిద్ధం చేసి ఐసీసీకి ఇప్పటికే పంపింది.ఇప్పుడు ఈ టోర్నీకి సంబంధించిన అధికారిక షెడ్యూల్‌ను ఐసీసీ విడుదల చేయనుంది. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి ఐసీసీ ఎలాంటి ప్రకటన చేయలేదు. మరోవైపు ఈ టోర్నీలో పాల్గొనేందుకు టీమిండియా పాక్‌లో పర్యటిస్తుందా లేదా అన్నది ఖచ్చితంగా తెలియాల్సి ఉంది. ఇంతలో ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన చివరి షెడ్యూల్‌ను ICC ఎప్పుడు విడుదల చేయగలదో ఈ నివేదికలో తెలుసుకుందాం.**ఛాంపియన్స్ ట్రోఫీపై బీసీసీఐతో ఐసీసీ చర్చలు..** శ్రీలంకలో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో చాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి బీసీసీఐతో ఐసీసీ చర్చించినట్లు ఓ నివేదిక పేర్కొంది. ఈ సంభాషణలో ఐసీసీ భారత్ వైఖరిని తెలుసుకునేందుకు ప్రయత్నించింది. హైబ్రిడ్ మోడల్‌లో మ్యాచ్‌పై ఐసీసీ.. బీసీసీఐతో చర్చించినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఆడటానికి భారతదేశం పాకిస్తాన్‌కు వెళ్లకపోతే.. భారతదేశం అన్ని మ్యాచ్‌లను దుబాయ్ లేదా యూఏఈలో నిర్వహించవచ్చని ఐసీసీ ఎమిరేట్స్ క్రికెట్ బోర్డుతో మాట్లాడవచ్చు.నిర్ణయం ఎప్పుడు తీసుకోవచ్చు?ఈ నేపథ్యంలో ఆగస్టులో ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులతో ఐసీసీ సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో టోర్నీ బడ్జెట్‌పై తుది ఆమోదం కూడా




తీసుకోవచ్చని చెబుతున్నారు. భారత్ మూడు మ్యాచ్‌లకు బడ్జెట్‌ను నిర్ణయించవచ్చని నివేదికలో పేర్కొంది. ఈ సమావేశం తర్వాత మాత్రమే ICC ద్వారా ఛాంపియన్స్ ట్రోఫీ–2025 చివరి షెడ్యూల్‌ను విడుదల చేయవచ్చు. ఐసీసీ విజయం సాధిస్తే భారత్–పాకిస్థాన్ మధ్య మ్యాచ్ దుబాయ్‌లో జరిగే అవకాశం ఉంది. అయితే హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించేందుకు పాక్ సిద్ధంగా లేదని పలు నివేదికలు వచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా పాక్‌లో పర్యటించకపోవడానికి గల కారణాలను బీసీసీఐ రాతపూర్వకంగా ఐసీసీ తెలపాలని డిమాండ్ చేసినట్లు కూడా వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# పారిస్ ఒలింపిక్స్.. అదరగొట్టిన విజయవాడ ఆర్చర్.. క్వార్టర్ ఫైనల్స్‌కు భారత్




పారిస్: పారిస్ ఒలింపిక్స్ సమరంలో భారత్‌కు అదిరే ఆరంభం. అధికారిక ఆరంభోత్సవం కంటే ఒక రోజు ముందు జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో భారత ఆర్చర్లు అదరగొట్టారు.టీమ్ ఈవెంట్‌లో మహిళల జట్టు నాలుగో స్థానం దక్కించుకుని నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించగా.. ఇప్పుడు పురుషుల జట్టు కూడా క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. ర్యాంకింగ్ రౌండ్‌లో భారత్ 2013 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. విజయవాడ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ (681 పాయింట్లు) మెరిశాడు. అతడు వ్యక్తిగత రౌండ్‌లో నాలుగో స్థానంలో నిలిచాడు. తరుణ్‌దీప్ రాయ్ (674 పాయింట్లు, 14వ స్థానం), ప్రవీణ్ జాదవ్ (658 పాయింట్లు, 39వ స్థానం) దక్కించుకున్నారు. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ (1347 పాయింట్లు) ఐదో స్థానంలో నిలిచి రౌండ్ ఆఫ్ 16లోకి ప్రవేశించింది. టాప్‌లో నిలిచిన ధీరజ్, అంకిత భకత్ ఇందులో భారత్ తరఫున బరిలోకి దిగనున్నారు.అంతకుముందు మహిళా ఆర్చర్లు అంకిత భకత్ (11వ స్థానం, 666 పాయింట్లు), భజన్ కౌర్ (22వ స్థానం, 658 పాయింట్లు), దీపిక కుమారి (23వ స్థానం, 658 పాయింట్లు) సత్తా చాటారు. దీంతో టీమ్ ఈవెంట్‌లో భారత్ నాలుగో స్థానం (1983 పాయింట్లు) దక్కించుకుని క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది.

# స్వదేశానికి చేరుకున్న రోహిత్ శర్మ..

టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్వదేశానికి చేరుకున్నాడు. బుధవారం రాత్రి అతడు తన కుటుంబంతో కలిసి ముంబై విమానాశ్రయంలో కనిపించాడు.రోహిత్ నాయకత్వంలోని భారత జట్టు టీ20 ప్రపంచకప్ 2024 విజేతగా నిలిచింది. 17 ఏళ్ల తరువాత టీమ్ఇండియా మరోసారి వరల్డ్ కప్‌ను గెలుచుకోవడంతో ముంబైలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన అనంతరం రోహిత్ శర్మ తన భార్య రితికా సజ్దే, కూతురు సమైరాతో కలిసి విదేశీ పర్యటనకు వెళ్లారు.ఇటీవల కార్లోస్ అల్కరాజ్, డానియల్ మెద్వెదేవ్ మధ్య జరిగిన వింబుల్డన్ 2024 సెమీఫైనల్ మ్యాచ్‌ను రోహిత్ ప్రత్యక్షంగా వీక్షించాడు. అనంతరం డల్లాస్‌కు చేరుకున్న రోహిత్ శర్మ అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లంకతో వన్డే సిరీస్ నేపథ్యంలో తన సెలవులను ముగించుకున్న రోహిత్.. కుటుంబంతో కలిసి ముంబైలో అడుగుపెట్టాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# డోప్ టెస్టులో ఫెయిల్.. లాంగ్ జంపర్‌పై నిషేధం




ఒలింపిక్స్ పోటీలు మొదలైన తొలి రోజే ఒక అథ్లెట్ డోప్ పరీక్షలో పట్టుబడింది. రొమేనియాకు చెందిన లాంగ్ జంపర్ ఫ్లోరెంటినా లస్కో డోప్ టెస్టులో ఫెయిల్ అయింది.దాంతో, గురువారం ప్రపంచ డ్రగ్స్ నిరోధక సంస్థ అధికారులు ఆమెపై నిషేధం విధించారు. ఫ్లోరెంటినా నిషేధిత డైయురెటిక్ అనే డ్రగ్ తీసుకున్నట్టు గుర్తించారు. 2023 ఏప్రిల్‌లో డైయురెటిక్‌ను వాడా నిషేధిత డ్రగ్స్ జాబితాలో చేర్చింది.ఒలింపిక్స్ విలేజ్‌లోని వాడా అధికారులు ఫ్లోరెంటీనాకు డోపింగ్ టెస్టు చేశారు. ఆమె నుంచి సేకరించిన శాంపిల్ ‘ఏ’, శాంపిల్ ‘బి’లను పరీక్షించగా రెండూ డైయురెటిక్ డ్రగ్‌కు పాజిటివ్ వచ్చాయి. దాంతో, మాదకద్రవ్యాల నిరోధక చట్టం ఉల్లంఘనకు పాల్పడిన ఫ్లోరెంటనాపై వాడా కఠిన చర్యలు తీసుకుంది. విశ్వ క్రీడల్లో పాల్గొనకుండా ఆమెపై వేటు పడింది.పారిస్ ఒలింపిక్స్‌లో ఫ్లోరెంటిన లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ పోటీలకు ఎంపికైంది. కానీ, నిషేధిత డ్రగ్ తీసుకోవడం ఆమె పాలిట శాపమైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రొమేనియా ప్రభుత్వం ఫ్లోరెంటినాకు క్లియరెన్స్ ఇచ్చింది. కానీ, ఐదు నెలల్లోనే ఆమె డోప్ పరీక్షలో పట్టుబడడం గమనార్హం.




# నేడే సెమీస్ సమరం.. అజేయ భారత్‌కు అడ్డుందా..!

శ్రీలంక గడ్డపై జరుగుతున్న మహిళల ఆసియా కప్ ఆఖరి అంకానికి చేరింది. లీగ్ దశ మ్యాచ్‌లు ముగియడంతో సెమీస్ పోరుకు రేపటితో తెరలేవనుంది.హ్యాట్రిక్ విజయాలతో జోరుమీదున్న భారత జట్టు దంబుల్లా స్టేడియం వేదికగా శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. రాత్రి 7:00 గంటలకు ఆతిథ్య శ్రీలంకను ఢీ కొట్టేందుకు పాకిస్థాన్ అమ్మాయిలు సిద్ధమవుతున్నారు. డిఫెండింగ్ చాంపియన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సేన సెమీస్ సమరంలో విజయంపై కన్నేసింది. బలాబలాల పరంగా బంగ్లా కంటే బలంగా ఉన్న టీమిండియా వరుసగా రెండో ఏడాది ఫైనల్ చేరడం ఖాయమనిపిస్తోంది. ఆసియా కప్‌లో తిరుగులేని రికార్డు ఉన్న భారత జట్టు టైటిల్ వేటను ఘనంగా మొదలెట్టింది. ఏడు సార్లు ఆసియా కప్ గెలుపొందిన టీమిండియా తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. స్పిన్నర్ దీప్తి శర్మ (3/20) విజృంభణతో పాక్‌ను 108కే ఆలౌట్ చేసి.. స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూపాడుతూ ఛేదించింది.అనంతరం యూఏఈపై రికార్డు స్కోర్‌తో హర్మన్‌ప్రీత్ బృందం చరిత్ర సృష్టించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(66 నాటౌట్), రీచా ఘోష్(64 నాటౌట్)లు అర్ధ శతకాలతో చెలరేగగా ప్రత్యర్థికి 202 పరుగుల లక్ష్యాన్నినిర్దేశించింది. దీప్తి శర్మ(2/23) మరోసారి తిప్పేయడంతో యూఏఈపై 78 పరుగుల భారీ విజయం మూటగట్టుకుంది. ఇక మూడో మ్యాచ్‌లో నేపాల్‌పై భారత్ 82 పరుగులతో గెలుపొంది సెమీస్‌కు దూసుకెళ్లింది.**సమిష్టిగా .. టైటిల్‌కు చేరువగా...**ప్రస్తుతం భారత జట్టులోని వాళ్లంతా ఫామ్‌లో ఉన్నారు. ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధానాలు విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను బెంబేలెత్తిస్తున్నారు. మిడిలార్డర్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్‌లు ధనాధన్ ఆడుతూ అవతలి జట్లను భయపెడుతున్నారు. ఇక బౌలింగ్ యూనిట్ సైతం పటిష్టంగా ఉంది.పేసర్ రేణుకా సింగ్, అరుంధతీ రెడ్డి, యువ ఆల్‌రౌండర్ పూజా వస్త్రాకర్‌లు పవర్ ప్లేలోనే వికెట్లు తీసి బ్రేకిస్తున్నారు. ఇక మిడిల్ ఓవర్లలో స్పిన్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్‌లు తిప్పేస్తున్నారు. దాంతో.. బంగ్లాదేశ్‌తో జరిగే సెమీస్‌లో భారత జట్టు ఆత్మవిశ్వాసంతో ఆడనుంది. మరోవైపు థాయ్‌లాండ్, మలేషియాలపై గెలుపొందిన బంగ్లా.. టీమిండియాకు గట్టి పోటీనివ్వాలని భావిస్తోంది.


# జట్టులో ఆ ఇద్దరు లేరు.. అవకాశాన్ని ఉపయోగించుకోండి: జయ సూర్య

భారత టీ20 జట్టులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకపోవడాన్ని శ్రీలంక జట్టు సద్వినియోగం చేసుకోవాలని శ్రీలంక తాత్కాలిక ప్రధాన కోచ్ సనత్ జయసూర్య సూచించారు.శ్రీలంకతో T20 సిరీస్ జూలై 27న ప్రారంభం కానుంది. లంక ప్రీమియర్ లీగ్‌లో మంచి ప్రదర్శన చేసిన ఆటగాళ్లను కూడా లంక జట్టులోకి తీసుకున్నామని.. అలాగే జట్టుతో ఆరు రోజుల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించినట్లు జయసూర్య వెల్లడించారు.మేము LPL తర్వాత క్రికెట్ సెషన్‌లను ప్రారంభించాము. చాలా మంది ఆటగాళ్ళు ఎల్‌పిఎల్ ఆడుతున్నారు.. కాబట్టి వారు క్రికెట్‌తో బిజీగా ఉన్నారని భావిస్తున్నామన్నారు. టోర్నమెంట్ కోసం జట్టు సన్నద్ధత బాగానే ఉంది, T20 ప్రారంభానికి ముందు మేము క్యాండీలో మరో రెండు రోజులు ఉన్నామని జయసూర్య తెలిపారు. రాజస్థాన్ రాయల్ యొక్క హై పెర్ఫార్మెన్స్ డైరెక్టర్ జుబిన్ భారుచాతో సెషన్స్ చాలా బాగా ఉన్నాయని, అతని నుంచి ఆటగాళ్లు చాలా నేర్చుకోగలిగారని జయసూర్య అన్నారు. అంతర్జాతీయ క్రికెటర్లుగా కొత్త మెళుకువలు, కొత్త విధానాలు, షాట్ మేకింగ్ ప్రభావవంతంగా ఉండాలంటే కొత్తకొత్తవి నేర్చుకోవడం చాలా ముఖ్యమన్నారు జయసూర్య. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాళ్లు.. వారి ప్రతిభ, వారు ఆడిన క్రికెట్‌ను చూస్తే వారు గొప్ప స్థాయిలో ఉన్నారని మనందరికీ తెలుసని జయసూర్య వివరించారు. ఇప్పుడు వాళ్లు గైర్హాజరు అవ్వడం భారత జట్టుకు తీవ్ర నష్టమే.. ఈ పరిస్థితులను సద్వినియోగం చేసుకుని లంక జట్టు మంచి ఫలితాలను సాధిస్తుందని ఆశిస్తున్నానన్నారు జయ సూర్య.



# ఆ కారణంతోనే తిలక్‌కు మొండిచేయి.. తెలుగోడి కోసం సెలక్టర్లతో గంభీర్ కొట్లాట!

శ్రీలంక పర్యటనకు తెలుగు తేజం తిలక్ వర్మను ఎంపిక చేయాలని టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ విశ్వప్రయత్నాలు చేశాడట. సెలక్టర్లను ఒప్పించడానికి తీవ్రంగా ప్రయత్నించాడని సమాచారం.కానీ ఆఖరి నిమిషంలో తిలక్ స్థానంలో రియాన్ పరాగ్ ఎంపికయ్యాడని తెలుస్తోంది. రాహుల్ ద్రవిడ్ స్థానంలో కోచ్‌గా బాధ్యతలు అందుకున్న గంభీర్ శ్రీలంక పర్యటనతో తన యాక్షన్‌ను ప్రారంభించనున్న విషయం తెలిసిందే. అయితే భారత జట్టు ఎంపికలో గంభీర్ తన మార్క్‌ను చూపించాడు.జట్టుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కెప్టెన్ కావాలని హార్దిక్ పాండ్యకు బదులుగా సూర్యకుమార్ యాదవ్‌ను సారథిగా ఎంపిక చేశాడు. ఇక రియాన్ పరాగ్‌ను టీ20లతో పాటు వన్డేలకు సెలక్ట్ చేశాడు. యువ పేసర్ హర్షిత్ రాణాకు వన్డేల్లో అవకాశం ఇచ్చాడు. రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మను ఎంపిక చేయలేదు. అయితే ఎడమచేతి వాటం బ్యాటర్ తిలక్ వర్మను భారత జట్టులోకి తిరిగి తీసుకురావాలని గంభీర్ ప్రయత్నించాడని సమాచారం.గతేడాది భారత్ తరఫున అరంగేట్రం చేసిన తిలక్ వర్మ టీ20 వరల్డ్ కప్ ముంగిట వరకు టీ20 జట్టులో కొనసాగాడు.మెగాటోర్నీలో చోటు దక్కించుకోలేకపోయిన తిలక్ ఆ తర్వాత జింబాబ్వే పర్యటనకు కూడా ఎంపిక కాలేదు. అయితే ఒత్తిడిలో కూడా ప్రశాంతతో సత్తాచాటే ఈ బ్యాటర్‌ను శ్రీలంక పర్యటనకు ఎంపిక చేయాలని నయా కోచ్ భావించాడు.



# మరీ ఇంత చేతకానివాళ్ళలా ఉంటే ఎలా..? మీకు దమ్ముంటే అలా చేయండి: అనసూయ

అనసూయ భరద్వాజ్.. రెండు రాష్ట్రాల తెలుగు ప్రేక్షకులకు ఈ అమ్మడిని ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. న్యూస్ రీడర్ గా కెరీర్ ప్రారంభించి. యాంకర్ గా మారి అభిమానులను సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ .ప్రముఖ ఛానెల్ లో టెలికాస్ట్ అవుతున్న జబర్దస్త్ షో ద్వారా అనసూయ బాగా పాపులర్ అయ్యేరు. ఆమె తన మాటలతో అందలతో ప్రేక్షకులను అలరించారు. ఇక ల్లోనూ అవకాశాలు అందుకొని ప్రేక్షకులను మెప్పిస్తున్నారు అనసూయ.సోషల్ మీడియాలో అనసూయకు మంచి క్రేజ్ ఉంది. ఆమె గ్లామరస్ ఫోటోలు నిత్యం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ ఉంటాయి. అలాగే తన పై వచ్చే నెగిటివ్ ట్రోల్స్ పై కూడా అనసూయ ఘాటుగా స్పందిస్తూ ఉంటారు. ఇప్పటికే చాలా మందికి గట్టిగా కౌంటర్లు కూడా ఇచ్చారు అనసూయ.ఇదిలా ఉంటే తాజాగా అనసూయ ట్విట్టర్ వేదికగా మరోసారి ట్రోల్ చేసే వారికి కౌంటర్ ఇచ్చింది. ట్విట్టర్ ద్వారా అనసూయ ఎవర్నో టార్గెట్ చేసిందని ఆమె పెట్టిన పోస్ట్ చూస్తే అర్థమవుతోంది. ఇంతకు ట్విట్టర్ లో ఆమె ఏం రాసుకొచ్చిందంటే.మరీ ఇంత చేతకానివాళ్లలా ఉంటే ఎలా? మీకు దమ్ముంటే నాపై కాదు తరచూ నేను ఏం చేసినా ఆ టాపిక్ లాగేవారిని అనండి. కానీ మీరు అలా చేయరు కదా. ఎందుకంటే మీకు అది చేతకాదు. మీ హీరోలా ఆడవారిని ఉద్దేశించి దుర్భాషలాడడం మాత్రమే వచ్చు కదా పాపం. మీరంతా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని రాసుకొచ్చింది.

# గులాబీయే గులాబీని ముద్దాడితే తట్టుకోడం ఎలా తమన్నా?

బాంబే భామ అయినా తమన్నా తెలుగు, తమిళ సినిమాలలోనే ఎక్కువ గుర్తింపు తెచ్చుకుంది.ఇక్కడ సినిమా అవకాశాలు తగ్గడంతో స్పెషల్ సాంగ్స్ కి ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఇప్పుడు అవే స్పెషల్ సాంగ్స్ అవకాశాలు ఆమెకు బాలీవుడ్ లో కూడా వస్తున్నాయి. అందులో భాగంగానే స్త్రీ 2 అనే సినిమాలో ఆమె ఒక స్పెషల్ సాంగ్ చేసింది. దాన్ని తాజాగా రిలీజ్ చేశారు.ఆ సాంగ్ బాలీవుడ్ శ్రోతలను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ స్పెషల్ సాంగ్ లో ఆమె ధరించిన కాస్ట్యూమ్ తో ఉన్న పలు ఫోటోలను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసింది. అవి ఇప్పుడు విపరీతంగా వైరల్ అవుతున్నాయి.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఆమె ధరించిన చీర కాస్ట్ ఎంత అని కూడా కొందరు లేడీ ఫ్యాన్స్ సెర్చ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఉన్న సమాచారం మేరకు ఆమె ధరించిన చీర టొరాని ఇండియా అనే బ్రాండ్ నుంచి వచ్చింది.దాని ధర 79,500. ఇక ఆమె ధరించిన కార్సెట్ బ్లౌజ్ ధర 46,500 మొత్తంగా ఆమె ఆ సాంగ్ కోసం ధరించిన ఔట్ ఫిట్ ఖరీదు లక్ష 26,000.ఇక ఆమె గులాబీని ముద్దాడుతూ కొన్ని ఫోటోలు అలాగే తెరచాటున తొంగిచూస్తూ కొన్ని ఫోటోలకు ఫోజులిచ్చింది. దీంతో ఆమె అభిమానులు రకరకాల కామెంట్లు చేస్తూ రెచ్చిపోతున్నారు.కొందరైతే గులాబీయే గులాబీని ముద్దాడితే తట్టుకోవడం ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఒక లుక్కేయండి.



# దళపతి సాంగ్‌కి రష్మిక స్టెప్పులు..




నేషనల్ క్రష్ రష్మిక మందన్న వరుస సినిమాలతో పాన్ ఇండియా వైడ్ హంగామా చేస్తుంది. అమ్మడు చేస్తున్న సినిమాలు ఫలితాలు కూడా అదిరిపోతుండగా అదే రేంజ్ లో ఛాన్సులు అందుకుంటుంది.ప్రస్తుతం సౌత్ లో రెండు బాలీవుడ్ లో రెండు సినిమాల తో బిజీగా ఉన్న రష్మిక లేటెస్ట్ గా కేరళలో ఒక ఈవెంట్ లో పాల్గొన్నది. ఐతే ఆ ఈవెంట్ లో రష్మిక దళపతి విజయ్ నటించిన వారిసు సినిమాలో రంజితమే సాంగ్ కి డ్యాన్స్ చేసింది.రష్మిక రంజితమే డ్యాన్స్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దళపతి విజయ్ వారిసు సినిమాలో రష్మికనే హీరోయిన్ గా నటించింది. వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేసిన ఈ సినిమాను దిల్ రాజు నిర్మించారు. ఐతే కేరళలో తమిళ స్టార్ హీరో సాంగ్ కి డ్యాన్స్ చేసి హడావిడి సృష్టించింది రష్మిక.ఈ వీడియోలో రష్మిక శారీ కట్టుకుని ఉంది. ఈవెంట్ ఆర్గనైజర్స్ ప్రోత్సాహం వల్లే ఆమె అక్కడ స్టేజ్ మీద డాన్స్ చేసినట్టు తెలుస్తుంది. అంతేకాదు తన కోసం వచ్చిన ఫ్యాన్స్ కోసం కూడా రష్మిక అలా చేయాల్సి వచ్చింది. కెరీర్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుని వరుస బ్లాక్ బస్టర్ అందుకుంటున్న సరే రష్మిక కు ఏమాత్రం హెడ్ వెయిట్ కనిపించట్లేదు. అందుకే అమ్మడికి ఇంకా మంచి మంచి ఆఫర్లు వస్తున్నాయి. తెలుగులో మాత్రం ప్రస్తుతం కుబేర సినిమా, పుష్ప 2 సినిమాలు చేస్తున్న రష్మిక గర్ల్ ఫ్రెండ్ అనే ఒక ఫిమేల్ సెంట్రిక్ సినిమాలో కూడా నటిస్తుంది.సౌత్ ఆడియన్స్ రష్మిక ఎక్కువగా ఇక్కడ సినిమాలు చేయాలని అంటున్నా ఆమెకు వస్తున్న బాలీవుడ్ ఆఫర్ల వల్ల కాదనలేక చేస్తుంది. తప్పకుండా రష్మిక అక్కడ ఇక్కడ రెండు చోట్ల ఇదే ఫాం మరికొన్నాళ్లు కొనసాగిస్తుందని చెప్పొచ్చు.




# యాక్టర్ దర్శన్‌కి కోర్టులో చుక్కెదురు.. అందుకు నో చెప్పిన కోర్టు..

కర్ణాటకలో పాటు యావత్ దేశాన్ని షాక్‌కి గురిచేసింది రేణుకా స్వామి హత్య కేసు. కన్నడ ఫిలిం ఇండస్ట్రీలో టాప్ హీరోగా ఉన్న దర్శన్ ఈ కేసులో నిందితుడిగా ఉన్నాడు.ప్రస్తుతం ఈ కేసులో అతని లివింగ్ పార్ట్‌నర్ పవిత్ర గౌడలతో పాటు నిందితులంతా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తనకు ఇంటి భోజనం కావాలని పిటిషన్ దాఖలు చేసిన దర్శన్‌కి కోర్టులో చుక్కెదురైంది. అతని పిటిషన్‌ని బెంగళూర్ కోర్టు గురువారం తిరస్కరించింది. తనకు దుస్తులు, పరుపు, పుస్తకాలను అనుమతించాలని ఆయన పిటిషన్‌లో కోరారు. దీనికి సంబంధించి మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించాలని ఈ నెల ప్రారంభంలో కర్ణాటక హైకోర్టు దర్శన్‌ని ఆదేశించింది.జైలులో ఆహారం జీర్ణించుకోలేకపోతున్నానని, బరువు కూడా తగ్గానని దర్శన్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. డయేరియాతో బాధపడుతున్నానని, జైలు అధికారులు ఫుడ్ పాయిజనింగ్ కేసుగా నిర్ధారించారని అందులో ప్రస్తావించారు. దర్శన్ పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు, జైలు నిబంధనలను ఉటంకిస్తూ, నటుడు కోరిన సౌకర్యాలను హత్యా నిందితుడికి ఇవ్వలేమని పేర్కొంది.దర్శన్ అభిమాని అయిన చిత్రదుర్గకు చెందిన రేణుకా స్వామి(33), దర్శన్ సన్నిహితురాలైన పవిత్ర గౌడకు సోషల్ మీడియాలో అసభ్యకరమైన సందేశాలు పంపుతున్నాడనే కారణంగా ఈ హత్య జరిగినట్లు పోలీసులు తెలిపారు. జూన్ 09న బెంగళూర్‌కి స్వామిని రప్పించి దర్శన్, అతని సహాయకులు దాడికి తెగబడ్డారు. దెబ్బలకు తట్టుకోలేక అతను మరణించాడు. పోస్టుమార్టం నివేదికలో అతడిని కరెంట్ షాక్‌కి గురిచేయడంతో పాటు రక్తస్రావం కావడంతో మరణించనట్లు తెలిపింది. ఈ కేసులో నెంబర్ 1 నిందితురాలిగా పవిత్ర గౌడ ఉంది. ఆమె నిందితులను ప్రేరేపించి వారిని హత్య కేసులో పాల్గొనేలా చేసిందని తెలుస్తోంది.

# బజ్ : 'ది గోట్' లో స్టార్ నటి అతిధి పాత్ర

కోలీవుడ్ స్టార్ హీరో తలపతి విజయ్ తన తదుపరి చిత్రాన్ని వెంకట్ ప్రభుతో చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ సినిమాకి గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (G.O.A.T) అనే టైటిల్ ని లాక్ చేసారు.ఈ సినిమా సెప్టెంబర్ 5, 2024న గ్రాండ్ విడుదల కానుంది. తాజాగా ఇప్పుడు, 2024 ఆగస్టు మొదటి వారంలో విడుదలయ్యే ఈ సినిమాలోని ఒక పాట కోసం సాలార్ బ్యూటీ శ్రుతి హాసన్ తన వాయిస్‌ని అందించిందని ఇంటర్నెట్‌లో ఆసక్తికరమైన బజ్ హల్‌చల్ చేస్తోంది. ఈ చిత్రంలో అతిధి పాత్రలో నటించవచ్చు అని లేటెస్ట్ టాక్. ఈ సినిమాలో విజయ్ సరసన హ్యాపెనింగ్ నటి మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది. ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, స్నేహ, లైలా, యోగిబాబు, వీటీవీ గణేష్, అజ్మల్ అమీర్, వైభవ్, ప్రేమి, అజయ్ రాజ్, అరవింద్ ఆకాష్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అర్చన కలాపతి, కళపతి ఎస్ అఘోరం, కలపతి ఎస్ గణేష్, కళపతి ఎస్ సురేష్ ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్ట్‌కి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు.





# రెడ్ శారీలో కృతిశెట్టి ఇలా.. మాళవికా మోహనన్ అలా!

'రెడ్ శారీ స్వాగ్' అంటూ తన స్టిల్స్ పోస్ట్ చేసింది కృతిశెట్టి.మరోవైపు, మాళవికా మోహనన్ కూడా ఎరుపు రంగు చీరలో ఫొటోలకు పోజిచ్చింది.'తంగలాన్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె ఫొటో దిగింది. విక్రమ్ హీరోగా తెరకెక్కిన ఆ సినిమా ఆగస్టు 15న విడుదల కానుంది.విహార యాత్రను ఆస్వాదిస్తోంది సయీ మంజ్రేకర్.కృతిశెట్టి

